MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day

# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

శనివారం 20-06-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## అక్రమ వెంచర్ పై అధికారులకు

# ఇంతటి ప్రేమ ఎందుకు..!?

మండల స్థాయి అధికారి అండదండలతోనే ఈ దందా..!?
చింతపల్లిలో నిబంధనలకు పాతర.. కోట్లకు తెర లేపిన వ్యాపారులు.





2లో

## గుంత తీశారు... యాది మరిచారు..!

- చీకట్లో ప్రమాదకరంగా మారిన నీటి పైపులైన్ గుంత
- మునుగోడు మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితులు
- పట్టించుకొని చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు



4లో

## కాటేడాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

- యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్న యోగ గురువు భద్రయ్య
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్
- 21న ఆదివారం ఉదయం 6:30 గంటలకు ఉచిత యోగా శిక్షణ శిబిరం

8లో



# అక్రమ వెంచర్ పై అధికారులకు ఇంతటి ప్రేమ ఎందుకు.!?



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలో, అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్ వ్యవహారం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నిబంధనలను పూర్తిగా పక్కన పెట్టి, ప్రభుత్వ భూములు, వ్యవసాయ భూములను లక్ష్యంగా చేసుకుని, ప్లాట్ల విక్రయాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. లేఅవుట్ అనుమతులు లేకుండా, రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సౌకర్యాలు కల్పించకుండానే, ప్లాట్లను అమ్మకానికి పెట్టడం పట్ల ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. వెంచర్ నిర్వాహకులు తమకు ఉన్న రాజకీయ, అధికార పరిచయాలను అడ్డం పెట్టుకుని అధికారులను మేనేజ్ చేస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయి.!? అనుమతులు లేని లేఅవుట్లను ప్రచారం చేసి, అమాయక ప్రజల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు.

**హవ్వా మండల స్థాయి అధికారి**
**అండదండలతోనే అక్రమ దందానా..**

ఈ అక్రమ దందా వెనుక ఓ మండల స్థాయి అధికారి, ప్రమేయం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదులు వచ్చినా, క్షేత్రస్థాయిలో తనిఖీలు జరగకపోవడం, నోటీసులు ఇవ్వకపోవడం వెనుక ఉన్న కారణం ఇదేనని స్థానికుల మాట.!పంచాయతీ, రెవెన్యూ అధికారుల కళ్లెదుటే విక్రయాలు జరుగుతున్నా, చర్యలు లేకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమతులు లేకుండా లేఅవుట్ వేస్తే వెంటనే ఆపాలి.. కానీ ఇక్కడ నెలల తరబడి పనులు సాగుతున్నాయంటే, దానివేనుక అసలు మతలబుఏంటనేది ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎవరో పెద్దవాళ్ల అండ లేకపోతే ఇది సాధ్యమవుతుందా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.!?చింతపల్లిలో జరుగుతున్న అక్రమ కార్యకలాపాలకు అధికార యంత్రాంగం మౌన మద్దతు ఇస్తోందనే అభిప్రాయానికి బలం చేకూరుస్తున్నాయి.

**ప్రజల నమ్మకం దెబ్బతీసేలా వ్యవహారం**

అక్రమ వెంచర్ల కారణంగా భవిష్యత్తులో కొనుగోలుదారులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, రిజిస్ట్రేషన్ సమయంలో సమస్యలు తలెత్తడం, ప్రభుత్వం నుంచి కనీస సౌకర్యాలు అందకపోవడం వల్ల మధ్యతరగతి, పేద కుటుంబాలు నష్టపోతున్నాయి. ఇప్పటికే పలుచోట్ల ఇలాంటి వెంచర్లలో ప్లాట్లు కొన్నవారు, కోర్టుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉందని సమాచారం.. "? స్థానికులు చెబుతున్నదాని ప్రకారం, వెంచర్ నిర్వాహకులు తక్కువ ధర, తక్షణ రిజిస్ట్రేషన్ పేరుతో ప్రజలను ఆకర్షిస్తున్నారని, కానీ పత్రాల్లో పారదర్శకత లేకపోవడం, ప్రభుత్వ అనుమతుల కొరత వల్ల కొనుగోలుదారులు న్యాయపరమైన చిక్కుల్లో పడే అవకాశం ఉందని అనుభవజ్ఞులు అంటున్నారు.

**దేవరకొండ ఆర్డీవో, జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకోవాలి**

ఈ నేపథ్యంలో దేవరకొండ ఆర్డీవో, నల్గొండ జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని, క్షేత్రస్థాయి విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ లేఅవుట్లను గుర్తించి, వెంటనే పనులను నిలిపివేయాలని, బాధ్యులైన అధికారులు, వెంచర్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రజల పెట్టుబడుల భద్రత దృష్ట్యా, ఇది అత్యవసరమైన చర్య అని స్థానిక ప్రజా సంఘాలు అంటున్నాయి. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, ఈ అక్రమ దందా మరింత విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. చింతపల్లి మండలంలో ఈ అక్రమ దందా ఆగాలంటే, ఉన్నతాధికారుల జోక్యం తప్పనిసరని ప్రజల్లో అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.

# శివరాంపల్లి అంగన్వాడీ కేంద్రంలో "అమ్మ మాట -- అంగన్వాడీ బాట"



**గండిపేట్ :** శివరాంపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట -- అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్టు సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడీ టీచర్ జయశ్రీ, హెల్పర్ సుశీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారుల విద్యాభివృద్ధి, ఆరోగ్యం, పోషకాహారంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు యూనిఫారాలు పంపిణీ చేశారు. అలాగే కొత్తగా చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి విద్యా జీవితానికి శ్రీకారం చుట్టించారు. చిన్నారుల విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోయిల జీవన్ దాస్, దాసరి రమేష్, పలుగుచెరువు మహేష్, మంగలారం శ్రీనివాస్, దాసరి సత్యనారాయణ, ఎడ్లకాడి సూర్యం, గోల్కొండ లేవి రాజ్, చంద్రశేఖర్ పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు.




అంగన్వాడీ సేవలను మరింత మంది సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ పెద్దిరాజు పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి**

**సంస్థాన్ నారాయణపురం,జూన్ 19(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పెద్దిరాజు పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి , మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి కళ్యాణ మహోత్సవానికి హాజరై శ్రీశ్రీశ్రీ పెద్దిరాజు పెద్దమ్మతల్లి దీవెనలను పొంది. అనంతరం అన్నప్రసాధన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఉప్పరగొని యాదయ్య, మాజీ అధ్యక్షుడు నిమ్మల నాగేష్ ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యులు,వార్డు సభ్యులు సూరపెల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, బల్గూరి శివ, పట్నం బాలకృష్ణ గౌడ్, సింగం బిక్షపతి, కట్ల వనజ భాస్కరాచారి, నీళ్ల అనిత శంకర్ ముదిరాజ్, చింతల శైలజ సత్యనారాయణ ముదిరాజ్, చిలువేరు రమాదేవి శంకర్, సింగపంగా ప్రశాంతి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ రమేష్ బాబు, గునిగంటి రాజు గౌడ్, బద్దుల యాదగిరి యాదవ్,మారగోని శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, విలేకర్ సింగం కృష్ణ,రేవనపల్లీ గోపాల్,వడపల్లి శివ ప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు బానోతు కిరణ్ నాయక్ , ముదిరాజ్ సంఘం కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## శ్వాసకోశ లేదా గుండె వైఫల్యంతో బాధపడుతున్న వారికి యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ లో అత్యాధునిక పద్ధతిలో వైద్య సదుపాయం

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం :** ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ క్రిటికల్ కేర్ సీనియర్ డాక్టర్ వై.సూర్య ప్రకాష్ ఎంబిబియస్ దేనబ్ ఐడీసీసీమ్ ఫ్సీక్స్ (యుయస్ఏ ) మాట్లాడుతూ సాధారణ చికిత్సలు సరిపోని పరిస్థితులలో ప్రాణాలను కాపాడటంలో అధునాతన క్రిటికల్ కేర్ విధానాలలో ఎక్మో (ఎకమో) ఒకటి శ్వాసకోశ లేదా గుండె వైఫల్యంతో బాధపడుతున్న పేషేంట్లకు ఎక్స్ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ (ఎకమో) లాంటి సాంకేతికతలు ప్రాణాలను నిలబెట్టే పరిష్కారాలుగా మారాయి అని కృత్రిమ గుండె ఊపిరితిత్తుల లాగా పనిచేస్తూ ఎక్మో (ఎకమో ) శరీరంలోని ముఖ్యమైన అవయవాల పనితీరుకు మద్దతు ఇస్తుంది తద్వారా పేషేంట్ శరీరం కోలుకోవడానికి తగిన సమయం లభిస్తుంది అలాగే ,పారాక్వాట్ విషప్రభావం డ్రగ్ ఓవర్డోస్ వంటి తీవ్రమైన విషప్రభావాల కేసులను నిర్వహించచడంలో ప్రత్యేక డయాలసిస్ మరియు ఎక్మో (ఎకమో) థెరపీలు ఎంతో ఉపయోగపడుతున్నాయి



## తూప్రాన్ పేటలో ఫ్రైడే -డ్రై డే కార్యక్రమం

▭ జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి

**చౌటుప్పల్,జూన్19,క్రైమ్ మిర్రర్:** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి సూచించారు. శుక్రవారం చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బక్కతట్ల రాధిక శ్రీశైలం తో కలిసి ఫ్రైడే -డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి ప్రైమరీ పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. మహాత్మ జ్యోతిబాపూలే బాలికల వసతి గృహాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. ఇంటి పరిసరాలలో చెత్తాచెదారం ఉంచుకోరాదని దానిలో వర్షపు నీరు పడి దోమల లార్వా వృద్ధి చెంది డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రభలు తాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో బంగారు విజయకుమార్ , సర్పంచ్ బక్కతట్ల రాధిక శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి ఏర్పుల విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కోకాపేట్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి

▭బంధువులు, కుటుంబ సభ్యుల ఆచూకీ కోసం నార్సింగి పోలీసులు విజ్ఞప్తి



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** కోకాపేట్ గ్రామ పరిధిలోని అల్లూ స్టూడియో సమీపంలో సుమారు 45 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి అనారోగ్య స్థితిలో కనిపించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు, కుటుంబ సభ్యులు లేదా బంధువుల గురించి ఎవరికైనా సమాచారం తెలిసి ఉంటే నార్సింగి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.మరిన్ని వివరాల కోసం నార్సింగి పోలీస్ స్టేషన్ ఎ ఎస్ ఐ సంపత్‌ను 9440018848 నంబర్‌లో సంప్రదించవచ్చని పోలీసులు తెలిపారు.

# శంషాబాద్‌లో రూ.200 కోట్లతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్' నిర్మాణానికి అడుగులు

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసి విద్యార్థులకు అత్యాధునిక విద్యా సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రాజెక్టులో భాగంగా శంషాబాద్ మండలంలోని చౌదరిగుడా గ్రామంలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్కూల్ నిర్మాణానికి అవసరమైన మౌలిక వసతులు, రోడ్డు కనెక్టివిటీ, భవిష్యత్ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన ఆధునిక విద్యా సంస్థగా ఈ పాఠశాలను తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. స్కూల్‌కు వెళ్లే అనుసంధాన రహదారి నిర్మాణానికి సంబంధించి ఎదురైన సమస్యను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవ తీసుకుని అక్కడికక్కడే పరిష్కరించారు. రోడ్డు నిర్మాణం వల్ల భూములు కోల్పోతున్న రైతులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. నష్టపోయే రైతులకు ప్రత్యామ్నాయంగా అనువైన ప్రభుత్వ భూమిని కేటాయించే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు సానుకూలంగా స్పందించారు. దీంతో రోడ్డు నిర్మాణానికి ఉన్న అడ్డంకులు తొలగి సమస్య పరిష్కారమైంది. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నామని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్కుడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్, గణేష్ గుప్తా, చంద్రరెడ్డి, మహేందర్ ముదిరాజ్, ఎన్. శ్రీధర్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# అల్కాపూర్ టౌన్‌షిప్‌లో గ్యాస్ సిలిండర్ పేలుడు -- మహిళకు గాయాలు

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్, రోడ్ నెం. 9లో ఉన్న ఓ ఇండిపెండెంట్ హౌస్ మూడో అంతస్తులో శుక్రవారం హెచ్ పి గ్యాస్ సిలిండర్ పేలిన ఘటన కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం, ఇంటి బాల్కనీలో ఉంచిన హెచ్ పి గ్యాస్ సిలిండర్ ఆకస్మికంగా పేలడంతో పేలుడు ప్రభావానికి బాల్కనీ గోడ కొంత భాగం దెబ్బతింది. ఈ ఘటనలో ఆ ఇంటిలో నివాస ముంటున్న గీత (40) అనే గృహిణి కాళ్లపై గోడ శిథిలాలు పడటంతో గాయాలయ్యాయి. స్థానికులు, కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను సమీపంలోని భూమి హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే నార్సింగి పోలీసులు, అగ్నిమాపక శాఖ



సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో మరెవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు వెల్లడించారు. గ్యాస్ సిలిండర్ పేలుడుకు గల కారణాలపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టగా, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శిక్షణ పూర్తి

▭24 మంది పోలీస్ కానిస్టేబుళ్లకు ధృవపత్రాల ప్రదానం

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** తెలంగాణ పోలీస్ అకాడమీ (టీజీపీఏ) ఆధ్వర్యంలో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్‌కు చెందిన సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ (సీఏఆర్) విభాగంలోని 24 మంది పోలీస్ కానిస్టేబుళ్ల కోసం నిర్వహించిన 10 రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమం -- "రోడ్ ట్రాఫిక్ యాక్సిడెంట్ (ఆర్టీఏ) మానిటరింగ్ సెల్ ప్రత్యేక శిక్షణ మాడ్యూల్" విజయవంతంగా ముగిసింది. జూన్ 8 నుంచి 19 వరకు నిర్వహించిన ఈ శిక్షణలో రోడ్డు ప్రమాదాల పర్యవేక్షణ, ప్రమాద బాధితులకు తక్షణ సహాయం, ట్రాఫిక్ నియంత్రణ, దర్యాప్తు అధికారులకు సహకారం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖకు చెందిన సీనియర్ అధికారులు, న్యాయ నిపుణులు, ప్రజా అభియోగ అధికారులు, న్యాయ వైజ్ఞానిక శాస్త్ర నిపుణులు, వైద్య నిపుణులు, వ్యక్తిత్వ వికాస శిక్షకులు తరగతులు నిర్వహించారు. కేసు నమోదు నుంచి అభియోగ పత్రం దాఖలు వరకు అనుసరించాల్సిన విధానాలు, ఘటనాస్థల నిర్వహణ, సాక్ష్యాధారాల సేకరణ, న్యాయ వైజ్ఞానిక ప్రయోగశాలలకు పంపిణీ, బాధితుల రక్షణ, వైద్య సహాయం, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సైద్ధాంతిక, ప్రాయోగిక శిక్షణ ఇచ్చారు. అలాగే మోటారు వాహనాల చట్టం, ట్రాఫిక్ నిబంధనలు, ట్రాఫిక్ నియంత్రణ పద్ధతులు, తెలంగాణ పోలీసు శాఖ వినియోగిస్తున్న టీఎస్ యాప్‌లు, అత్యవసర స్పందన విధానాలపై అవగాహన కల్పించారు. తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్, ఐపీఎస్ ప్రత్యేక చొరవతో నిర్వహించిన ఈ కోర్సుకు సీనియర్ డీఎస్పీ సతీష్ కుమార్ కోర్సు డైరెక్టర్‌గా, డీఎస్పీ పి. జ్ఞానేంద్ర రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించారు. ముగింపు కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ పొందిన 24 మంది కానిస్టేబుళ్లకు ధృవపత్రాలు అందజేసి అభినందించారు. ఈ శిక్షణ ద్వారా రోడ్డు ప్రమాదాల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణలో పోలీసు సిబ్బంది మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని అధికారులు తెలిపారు.



# గుంత తీశారు... యాది మరిచారు..!

- చీకట్లో ప్రమాదకరంగా మారిన నీటి పైపులైన్ గుంత
- మునుగోడు మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితులు
- పట్టించుకొని చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** పనులు ప్రారంభించేటప్పుడు ఉన్న ఉత్సాహం..వాటిని పూర్తి చేసి ముగించడంలో కనిపించడం లేదు. అందుకు నిదర్శనమే ఈ సంఘటన. మండల కేంద్రంలోని 1 వ వార్డులో ఇటీవలే తాగునీటి పైపులైన్ మరమ్మతులు/అమరిక కోసం రోడ్డుపై ఒక పెద్ద గుంతను తవ్వారు. పైపులైన్ పనులు అయితే పూర్తయ్యాయి కానీ, ఆ తవ్విన గుంతను పూర్తిగా పూడ్చడం మాత్రం మర్చిపోయారు.పనులు ముగిసి రోజులు గడుస్తున్నా ఆ గుంతను అలాగే వదిలేశారు. ప్రస్తుతం ఈ గుంత స్థానిక ప్రజలకు, వాహనదారులకు పెద్ద శాపంగా మారింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ దారి గుండా వెళ్లే వాహనదారులు, నడిచే వెళ్లే పెద్దలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చీకట్లో ఈ గుంత సరిగ్గా కనిపించకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఒకట్రెండు చిన్నపాటి ప్రమాదాలు జరిగినట్లు గ్రామస్తులు చెబుతున్నారు."పైపులైన్ పనులు ముగిసిన వెంటనే గుంతను పూడ్చాల్సిన బాధ్యత ఉంది. కానీ ఇక్కడ ఎవరూ పట్టించుకోవడం లేదు. ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి ప్రాణనష్టం వాటిల్లితే ఎవరు బాధ్యత వహిస్తారు? ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి, యుద్ధప్రాతిపదికన ఆ గుంతను పూడ్చివేయాలి."

ఈ విషయమై ఉన్నతాధికారులు దృష్టి సారించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని 1 వ వార్డు ప్రజలు, డిమాండ్ చేస్తున్నారు..మునుగోడుతోపాటు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఉన్న పైపు లైన్ సమస్యలు పట్టించుకొని చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు: విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీ

- షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ సేవా కార్యక్రమం





**కుత్బుల్లాపూర్, జూన్ 19 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల విద్యాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, నోట్‌బుక్స్, పుస్తకాలు, ఎడ్యుకేషన్ కిట్లు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గోల్ల జాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందజేస్తూ, వారి భవిష్యత్తు నిర్మాణంలో తోడ్పడటమే తమ లక్ష్యమని గోల్ల జాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విద్యార్థుల అభ్యున్నతే మా ప్రధాన లక్ష్యం. వారి విద్యా ప్రయాణంలో తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది. ఆర్థిక, సామాజిక పరిస్థితులు ఏవైనా సరే ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాం. విద్యకు సంబంధించిన అవసరాల విషయంలో మా సహకారం నిరంతరం కొనసాగుతుంది" అని అన్నారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జాతీయ సమన్వయకర్త మన్నె జీవన్, మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా నాయకులు ఎం. సాయి కిరణ్, అనూప్ యూనియల్, సాద్విక్ తదితరులు పాల్గొని విద్యార్థులకు విద్యా కిట్లను అందజేశారు. విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, విద్యా రంగంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోల్ల జాన్‌ను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తిని పెంపొందించడంతో పాటు సామాజిక బాధ్యతను కూడా పెంచుతాయని వారు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా సేవా కార్యక్రమంగా నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ ముందుకు రావడం విశేషంగా నిలిచింది. విద్యార్థుల భవిష్యత్తు కోసం చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలిని దేశ ప్రజల ఆకాంక్ష..పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, జూన్ 19 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చూడాలన్నా భారత దేశ ప్రజల ఆకాంక్ష త్వరలో నెరవేర బోతుందని పాపిరెడ్డినగర్ బస్తి అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉట్ల చంద్ర రెడ్డి కార్యాలయంలో కేకును కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు జీ. బి. కన్నారావు, వనం ఆంజనేయులు, పద్మ కేశవులు, కె.యాదగిరి ,దాకూరి తిరుపతిరెడ్డి, పండు గౌడ్, లక్ష్మణ్, జగన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాంబే కాలనీలో నీటి, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు -- తోకల శ్రీనివాస్ రెడ్డి



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్ దేవ్‌పల్లి డివిజన్ వాంబే కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు బస్తీలో నెలకొన్న పలు సమస్యలను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జ్ మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ముఖ్యంగా వేసవి కాలం కారణంగా తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యను స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా, వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఆర్‌జీకే క్వార్టర్స్ ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ దెబ్బతినడం, భవనాల బాల్కనీల మరమ్మతులు వంటి సమస్యలపై కూడా అధికారులతో చర్చించి, వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులకు ప్రజా సమస్యలపై నిరంతరం దృష్టి సారించాలని సూచించిన ఆయన, ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, సంతోష్ గౌడ్, తలారి చిన్న, శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మీ, శోభ, బబ్లూ, పృథ్వీరాజ్, అరుణ్, మజర్ భాయ్, ఎన్ను శంకర్ రెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వెళ్లే దారిలో చెత్త పర్వతాలు

జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు అవస్థలు



**కుత్బుల్లాపూర్, జూన్ 19 (క్రైమ్ మిర్రర్) :** ప్రజా సమస్యల పరిష్కారానికి కేంద్రంగా ఉండాల్సిన మున్సిపల్ కార్యాలయం వెళ్లే రోడ్డే చెత్త కుప్పలతో నిండిపోయింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని మున్సిపల్ ఆఫీస్ రోడ్డుపై గత కొన్ని రోజులుగా జిహెచ్ఎంసి అధికారులు చెత్తను ఎత్తకపోవడంతో రోడ్డు ఇరువైపులా వ్యర్థాల గుట్టలు ఏర్పడ్డాయి. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన మున్సిపల్ కార్యాలయం వద్దే జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మున్సిపల్ ఆఫీస్ రోడ్డు పక్కన ఉన్న నాలా/కాలువ వద్ద గత చెత్తను ఎత్తకపోవడం జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్షమే దుర్వాసన ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.

# యూనివర్సిటీ విద్యార్థులను ఉన్నత ఆశయం వైపు నడిపివ్వాలి

మేర యువభారత్ సభ్యులు కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, జూన్ 19 (క్రైమ్ మిర్రర్) :** విశ్వవిద్యాలయంలో నూతనంగా నియమితులైన యూనివర్సిటీ రిజిస్ట్రర్ విజయలక్ష్మి, రెక్టార్ దామోదరం లను మేరా యువభారత సభ్యులు కుమార్ యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో చదువుకునే విద్యార్థులను ఉన్నత ఆశ్రయం వైపు నడిపించేలా కృషి చేయాలన్నారు. జేఎన్టీయూ లో ఆకతాయిలకు తావివ్వకుండా విద్యార్థుల మధ్యన గొడవలు సృష్టిస్తున్న వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకొని విశ్వవిద్యాలయం గౌరవాన్ని కాపాడాలని రిజిస్టర్ ను కోరాం అన్నారు. అలాగే విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తూ మెరుగైన విద్యను అందించే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. ఎన్ఎస్ఎస్, ఎన్సిసి, క్రీడలలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తే క్రమశిక్షణగా చదువుకునే అవకాశం ఎక్కువ ఉంటుందన్నారు. విద్యార్థులకు సమాజ సేవ పట్ల అవగాహన కల్పించి సేవా గుణాన్ని పెంపొందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ డి స్కాలర్ లు రామకృష్ణ, విక్రాంత్, యువజన నాయకులు సన్నీ, జైరాం, సాయిరాం, నాగరాజు, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్

**కూకట్ పల్లి, జూన్ 19 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన శుభసందర్భంగా ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆయన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, నిండు నూరేళ్ళు జీవించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, భాస్కర్, షౌకత్ అలీ మున్నా, రాందాస్ గౌడ్, మల్లేష్, అరుణ, యాదగిరి, రవీందర్, మహేష్, ఖలీమ్, నాగరాజు, వెంకటేష్, కటిక రవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన అర్హులకు న్యాయం చేకూర్చట్లేదు

అభయ హస్తం పేరిట దళితులకు 12 లక్షల ఇస్తామని హామీని వెంటనే అమలు పరచాలి

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, జూన్ 19 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల ఎస్సీ సామాజిక వర్గ సభ్యులు శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యంగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన లోన్లకు సంబంధించి ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు సబ్సిడీ లోన్లు ఇచ్చిన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు అర్హులవుతారా లేదా అన్న విషయం స్పష్టంగా ప్రజలకు తెలియపరచాలని అధికారులకు తెలియజేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ సామాజిక వర్గానికి చెందాల్సిన లోన్లను అర్హులకి అందించడం లేదని తమకు తగి న్యాయం చేసే విధంగా చూడాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంబంధిత అధికారులతో మాట్లాడి ఎవరైతే అర్హులు ఉంటారో వారికి కచ్చితంగా లోన్లు అందేలా.. అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వంలో అర్హులకు దళిత బంధు ఏవిధంగా ఇచ్చాము ఇప్పుడు కూడా అర్హులకు అందాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. ముఖ్యంగా ఈ విషయంపై ప్రజలకు స్పష్టంగా వివరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలియజేశారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభయ హస్తం పేరిట దళితులకు 12 లక్షల ఇస్తామని హామీ ఇచ్చిందని, ఇది కూడా తక్షణమే అమలు చేసేటట్టు చూడాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల ప్రభాకర్, నపారి చంద్రశేఖర్, బొట్టు విష్ణు, ఎడ్ల కవిత, నర్సింగ్ రావు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



**కూకట్ పల్లి, జూన్ 19 (క్రైమ్ మిర్రర్) :** రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీ హేమ దుర్గా భవన్ లో శుక్రవారం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత సాధికారత కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషిని నాయకులు కొనియాడారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, రాహుల్ గాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవాదళ్ నాయకులు, సోషల్ మీడియా, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేసారు. రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ నాయకులు ప్రజాసేవ పట్ల ఆయన నిబద్ధత స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# శుభోదయ కాలనీలో డ్రైనేజీ సమస్యలను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

**కూకట్‌పల్లి, జూన్ 19 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీలో ఉన్న పలు డ్రైనేజీ సమస్యలను శేరిలింగంపల్లి శాసన సభ్యులు పి.ఎ.సి. చైర్మన్, అరెకపూడి గాంధీ ఆదేశాల మేరకు స్థానిక మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు శుక్రవారం అధికారుల బృందంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలనీలో డ్రైనేజీ లైన్ నిలిచిపోవడం, పొంగిపొర్లడం వంటి సమస్యలపై స్థానిక ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఆయన తక్షణమే స్పందించారు. ఈ పర్యటనలో జలమండలి మేనేజర్ ప్రకాష్ విలియమ్స్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, వారి సాంకేతిక సిబ్బందితో కలిసి మాజీ కార్పొరేటర్ కాలనీలోని ప్రతి వీధిని తిరుగుతూ సమస్యలను స్వయంగా పరిశీలించారు. డ్రైనేజీ లైన్ల పూడికతీత, లీకేజీల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలంటూ అధికారులను ఈ సందర్భంగా ఆయన సూచించారు. స్పందించిన అధికారులు సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సమస్యలపై స్పందించి స్వయంగా పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.



# కుత్బుల్లాపూర్ లో అంగరంగ వైభవంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్, జూన్ 19 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ముత్యం రెడ్డి, బుయ్యని శివ కుమార్, డీసీసీ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశమే తన కుటుంబంగా భావిస్తూ, దేశ అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కుటుంబ వారసత్వాన్ని కొనసాగిస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని వారు అన్నారు. మంచితనం తన కులంగా, త్యాగం తన మతంగా భావిస్తూ, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణమే లక్ష్యంగా నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తున్న భావి భారత ప్రధాని, యువనేత రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఎంపీపీఎస్ కోకాపేటలో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం




**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** ఎంపీపీఎస్ కోకాపేట పాఠశాల ప్రాంగణంలో నూతనంగా 1వ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకటేశం చిన్నారులకు విద్య ప్రాముఖ్యతను వివరించి, వారి భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముంగి జైపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శివారెడ్డి, దుర్గేష్ యాదవ్, విజయ్ బాబు, మాజీ సర్పంచ్ యాదగిరి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. అలాగే ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు, ఉపాధ్యాయులు రాములు, హీర్య, అర్చన, గీత, అఖిలాండేశ్వరి, గాయత్రి, రేష్మ, రాధిక, రూపతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చిన్నారుల విద్యా ప్రస్థానానికి తొలి అడుగుగా నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమం విజయవంతంగా సాగి, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆనందోత్సాహాలను నింపింది.

# ప్రజల వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, జూన్ 19 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు తమ శుభకార్యాల ఆహ్వాన పత్రికలను అందజేయడంతో పాటు, పలు ఆలయాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని శుక్రవారం కలిసి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్‌లోని తన నివాసంలో నియోజకవర్గ ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. స్థానికులు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, అంతర్గత రహదారుల అభివృద్ధి, మంచినీటి సరఫరా తదితర మౌలిక వసతుల సమస్యలపై వినతి పత్రాలను అందజేశారు. ప్రజలు ప్రస్తావించిన ప్రతి అంశాన్ని విన్న కూన శ్రీశైలం గౌడ్ సంబంధిత సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో వివిధ వెల్ఫేర్ అసోసియేషన్, పలు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు పోరాడుతున్న గొప్ప నేత అని కొనియాడిన ఎంపీ రఘురాం రెడ్డి
- పార్టీ శ్రేణుల నడుమ కేక్ కటింగ్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలను శుక్రవారం ఖమ్మం లోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై.. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నడుమ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు, సామాజిక న్యాయం అందించేందుకు రాహుల్ గాంధీ నిబద్ధతతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రధానిగా చూడాలనేది ప్రజల ఆకాంక్ష అని, భవిష్యత్తులో ఇది సాకారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ చౌదరి, సీనియర్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ప్రతిభా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, నాయకులు కిరణ్ నాయక్, మేడా వెంకట్రావ్, క్రాంతి, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి -- బీసీ మంత్రికి కురుమ సంఘం వినతి

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం 15/1951 ప్యానెల్-2 ప్రతినిధులు శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇతర కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసినట్లే కురుమ కులాన్ని గుర్తించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చర్చిస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్-2 రాష్ట్ర నాయకులు దొడ్డి శ్రీనాథ్ కురుమ, చిల్లంపల్లి సురేష్ కురుమ, అడికె సంతోష్ కుమార్ కురుమ, కరికె సాయి కురుమ, రమేష్ కురుమ, నందు కురుమ, రిత్విక్ కురుమ, ప్రవీణ్ సన్నీ కురుమ, కోటి



ద్వారక్ కురుమతో పాటు కురుమ యువజన నాయకులు పాల్గొన్నారు.

# పేరుమోసిన దొంగను అరెస్టు చేసిన బాలాపూర్ పోలీసులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్న పేరు మోసిన దొంగను బాలాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం షాహీన్నగర్ లో నివసించే మహమ్మద్ సలీం అలియాస్ సునీల్ శెట్టి, అలియాస్ ఇబ్రహీం, అలియాస్ శెట్టి సలీం, తండ్రి మహమ్మద్ జహంగీర్, వయసు 57, రాత్రి వేళలో ఇండ్లలో దొంగతనాలకు పాల్పడేవాడని ఇతనిపై పహడి షరీఫ్ పిఎస్ లో 3, మీర్పేట్ పోలీస్ స్టేషన్లో ఒకటి పలకనామా పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక్క



దొంగతనాలకు పాల్పడ్డాడని గతంలో ఇతను 78 ఆస్తి కేసులకు పాల్పడానికి తెలుపుతూ ఇతని వద్ద నుండి 62 గ్రాముల బంగారు ఆభరణాలు, 250 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.



# విద్యుత్‌నగర్ కాలనీ నీటి సమస్యల పరిష్కారానికి చర్యలు




**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 19:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని విద్యుత్‌నగర్ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యల పరిష్కారం కోసం మాజీ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి సెరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్‌ను కలిసి సమస్యలను వివరించారు. కాలనీ గతంలో మున్సిపాలిటీ పరిధిలో ఉండి ప్రస్తుతం జీహెచ్‌ఎంసీ పరిధిలోకి వచ్చిన నేపథ్యంలో, బోర్‌వాటర్ మరియు మంజీరా నీటి సరఫరా వ్యవస్థలను హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ అమీన్‌పూర్ సర్కిల్‌కు అప్పగించి ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్‌తో సమన్వయం చేసి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా భారతీనగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని జోనల్ కమిషనర్‌తో చర్చించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని సింధు ఆదర్శ్ రెడ్డి తెలిపారు.

## హయత్ నగర్ నూతన ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్ శంకరయ్య



**ఎల్బీనగర్ జూన్ 19 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్ శంకరయ్య. ఇప్పటివరకు మల్కాజిగిరి కమిషనరేట్ ఆఫీస్ లో వెయిటింగ్ లిస్టులోని ఉన్న ఆయనను అపాయింట్ చేస్తూ ఆర్డర్స్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శంకరయ్య మాట్లాడుతూ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపుతామని, ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని, విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని ఆయన సూచించారు. ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి సురక్షిత ప్రయాణాలు చేయాలని ప్రజలు సురక్షితంగా గమ్యం చేరుకోవాలని, మీ ఇంటి దగ్గర మీకోసం ఎదురు చూసే వాళ్ళు ఉన్నారు అని మర్చిపోకూడదని, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ పోలీసులకు సహకరిస్తూ ఉండాలని ఆయన సూచించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఓ గొప్ప వరం

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూన్ 19 (క్రైమ్ మిర్రర్):** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు గొప్ప వరం అని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సాయిబాబా నగర్ మరియు బాచుపల్లి ప్రాంతాలకు చెందిన అంబుగోల ప్రసాద్ గారు, మేకల రుద్రమదేవి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్సకు అవసరమైన ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే స్పందించిన హనుమంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో బాధితులకు వైద్య చికిత్స మరియు శస్త్రచికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్ -- ఎల్ ఓ సి) ద్వారా రూ.6,00,000/- (ఆరు లక్షల రూపాయలు) మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మంజూరైన సీఎం ఆర్ఎఫ్ -- ఎల్ ఓ సి పత్రాలను కొలన్ హన్మంత్ రెడ్డి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో చికిత్స పొందలేని వారికి ప్రభుత్వం అండగా నిలుస్తూ వారి జీవితాల్లో ఆశను నింపుతోంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పసికందులకు రూ.20 వేల ఫిక్స్ డిపాజిట్‌లు చేసిన నీలం మధు

- రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు
- జీహెచ్‌ఎంసీ కార్మికులకు నిత్యావసర కిట్లు పంపిణీ



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 19:** లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని ముత్తంగి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మించిన పసికందుల భవిష్యత్తు కోసం తలా రూ.20 వేల చొప్పున ఫిక్స్ డిపాజిట్ చెక్కులను అందజేస్తామని నీలం మధు ముదిరాజ్ ప్రకటించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం విశేషం. నిరుపేద కుటుంబాలకు ఇది ఆర్థిక భరోసాగా నిలుస్తుందని ఆయన తెలిపారు. అలాగే పట్టణ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న జీహెచ్‌ఎంసీ సఫాయి కార్మికులను సన్మానించి, వారి కుటుంబాలకు నిత్యావసర వస్తువుల కిట్లను పంపిణీ చేశారు. సమాజ సేవలో భాగస్వాములవుతున్న కార్మికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నీలం మధు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ దేశంలో ప్రేమ, సామరస్య వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. ఆయన చేపట్టిన భారత్ జోడో యాత్ర దేశ యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. పేద ప్రజలకు సేవ చేయడం ద్వారా రాహుల్ గాంధీకి నిజమైన జన్మదిన కానుక అందిస్తున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో మెదక్ పార్లమెంట్ పరిధిలో మరిన్ని ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని నీలం మధు ముదిరాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, సంగన్నగారి గోపాల్, నరసింహ రెడ్డి, వెంకటేష్ నాయక్, రాఘవేంద్ర, నారాయణదాసు, సంపత్ రెడ్డి, మణికంఠ, సందీప్ గౌడ్, జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కొల్కూరి నరసింహారెడ్డి, అశోక్ ముదిరాజ్, మధు పంతులు, గడ్డ యాదయ్య, గుండ్ల మహేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, గోపాలకృష్ణ, సందీప్ యాదవ్, దశరథ్, ప్రవీణ్, విఠల్, రంజిత్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన మేడ్చల్ డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్, జూన్ 19 (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా శుక్రవారం షాపూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పి హెచ్ సి పేషెంట్లకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భవిష్యత్తులో భారత ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు. అలాగే ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూన రాఘవేంద్ర గౌడ్, చౌడా శ్రీనివాసరావు, నాగిళ్ల శ్రీనివాస్, దుంపనబోయిన శ్రీనివాస్, యాముసాగర్, జిమ్ వేణు, చందు గౌడ్, సుశాంత్, తౌఫిక్, బిల్లా వెంకట్, చోటు, రఘు, ఉలిపి శ్యామ్, వెంకటేష్ యాదవ్, సంపత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాహుల్ గాంధీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు.

# కాటేడాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

- యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్న యోగ గురువు భద్రయ్య
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్
- 21న ఆదివారం ఉదయం 6:30 గంటలకు ఉచిత యోగా శిక్షణ శిబిరం



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** సమాజంలో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, శారీరక రుగ్మతల నుంచి ఉపశమనం పొంది, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలనే సంకల్పంతో ఈనెల 21న (ఆదివారం) “అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026” వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ వివేకానంద యోగా సేవా సమితి ప్రముఖ యోగ గురువు భద్రయ్య తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్, సాలిటైర్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎదురుగా ఉన్న కటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఈ బృహత్ కార్యక్రమానికి వేదిక కానుందని ఆయన పేర్కొన్నారు. ?ఈ సందర్భంగా యోగ గురువు భద్రయ్య మాట్లాడుతూ.. నిత్య జీవితంలో యోగాను ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు అపారమైన మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. నేటి ఆధునిక జీవనశైలిలో తలెత్తే వివిధ రకాల ఆరోగ్య సమస్యలను సరళమైన యోగా సనాలు, ప్రాణాయామం ద్వారా ఎలా దూరం చేసుకోవచ్చో ఈ శిబిరంలో ప్రత్యక్షంగా వివరించి, శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆదివారం ఉదయం జరిగే ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. వీరితో పాటు ముంబైకి చెందిన ప్రముఖ లైఫ్ యోగా ఓ బిజినెస్ ట్రైనర్ డాక్టర్ మహేంద్ర గురూజీ విశిష్ట అతిథిగా హాజరై యోగా విశిష్టతను, వ్యక్తిత్వ వికాసానికి యోగా ఏ విధంగా దోహదపడుతుందో వివరించనున్నారు. యోగా అనేది ఏ ఒక్కరికో పరిమితమైనది కాదు, అది మానవాళి అంతటికీ ప్రకృతి ప్రసాదించిన వరం. ‘యోగా ద్వారా మనమందరం ఏకమవుదాం’ అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత శిక్షణా శిబిరానికి కులమతాలకు, వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే.” ?కావున రాజేంద్రనగర్, మార్కండేయ నగర్, బాబుల్ రెడ్డి నగర్, కాటేదాన్ , మైలార్‌దేవ్‌పల్లి మరియు పరిసర ప్రాంతాల కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు, మహిళలు, యువకులు, విద్యార్థులు మరియు ఆరోగ్య అభిలాషులు అందరూ ఆదివారం ఉదయాన్నే పెద్ద సంఖ్యలో, సమయపాలన పాటించి హాజరై, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవల సిందిగా శ్రీ వివేకానంద యోగా సేవా సమితి నిర్వాహక బృందం కోరుతోంది.

# శ్రీశ్రీశ్రీ పెద్దిరాజు పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న

- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి
- మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం,జూన్ 19(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పెద్దిరాజు పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి , మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి కళ్యాణ మహోత్సవానికి హాజరై శ్రీశ్రీశ్రీ పెద్దిరాజు పెద్దమ్మతల్లి దీవెనలను పొంది. అనంతరం అన్నప్రసాధన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఉప్పరగొని యాదయ్య, మాజీ అధ్యక్షుడు నిమ్మల నాగేష్ ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యులు,వార్డు సభ్యులు సూరపెల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, బల్గూరి శివ, పట్నం బాలకృష్ణ గౌడ్, సింగం బిక్షపతి, కట్ల వనజ భాస్కరాచారి, నీళ్ల అనిత శంకర్ ముదిరాజ్, చింతల శైలజ సత్యనారాయణ ముదిరాజ్, చిలువేరు రమాదేవి శంకర్, సింగపంగా ప్రశాంతి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ రమేష్ బాబు, గునిగంటి రాజు గౌడ్, బద్దుల యాదగిరి యాదవ్,మారగోని శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, విలేకర్ సింగం కృష్ణ,రేవనపల్లీ గోపాల్,వడపల్లి శివ ప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు బానోతు కిరణ్ నాయక్ , ముదిరాజ్ సంఘం కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- 350 మంది చిన్నారులకు సైకిళ్ల పంపిణీ..
- 200 కేజీల భారీ కేక్ కట్ చేసిన జగ్గారెడ్డి



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 19: లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సంగారెడ్డిలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 350 మంది చిన్నారులకు సైకిళ్లు పంపిణీ చేయడంతో పాటు 200 కేజీల భారీ కేక్‌ను చిన్నారులతో కలిసి కట్ చేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాకు బీహెచ్‌ఈఎల్, బీడీఎల్, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఇక్రిశాట్, ఐఐటీ హైదరాబాద్ వంటి కీలక కేంద్ర సంస్థలను కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందన్నారు. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం ఉన్న కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేసే దిశగా అడుగులు వేస్తోందని విమర్శించారు. దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ, నెహ్రూ కుటుంబం చేసిన సేవలను ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. రాహుల్ గాంధీ తల్లి, తండ్రి, తాత, నానమ్మ, ముత్తాత దేశం కోసం చేసిన సేవల గురించి తాను వివరించగలనని, అదే విధంగా గత 12 ఏళ్ల మోదీ పాలనలో సాధించిన అభివృద్ధిపై బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రధాని మోదీ, యువతకు కోట్లాది ఉద్యోగాలు బాకీ ఉన్నారని ఆరోపించారు. బీజేపీ నేతలు ప్రజల దృష్టి మళ్లించే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ దేశానికి ప్రధానమంత్రి కావాల్సిన అవసరం ఉందని, దేశ ప్రజలు, ఉమ్మడి రాష్ట్ర ప్రజలు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, చిన్నారులు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే టీ . ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశ ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల సంరక్షణ, సామాజిక న్యాయం మరియు దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని పేర్కొన్నారు. యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఆయన సేవలు ప్రశంసనీ యమని కొనియాడారు. డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ్, మాజీ కార్పొరేటర్ టి. ప్రేమ్‌దాస్ గౌడ్‌తో, కాశీగారి యాదగిరి నేత, ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, బాస శ్రీనివాస్ నేత, బొల్ల వెంకటేష్ నేత, కళ్లెం లక్ష్మారెడ్డి, బోనకుర్తి రాము నేత, బండారి యాదగిరి నేత, మామిడి శెట్టి శ్రీనివాస్ నేత, ఓం ప్రకాష్, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా నాదర్ గుల్ డివిజన్ లోని మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో మల్రి శశాంక్ రెడ్డి ఆధ్వర్యంలో అలాగే డివిజన్ కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశ్రమంలోని అనాదల తో రాహుల్ గాంధీ పుట్టినరోజు జరుపుకోవడం జరిగింది. అలాగే 150 మంది అనాదలకు విశేష అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాదర్ గుల్ డివిజన్ మరియు బడంగ్ పేట్ డివిజన్ కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

